manachourasta

# మన చౌరాస్తా

The Complete News way

సంపుటి : 01 | సంచిక : 192 | శుక్రవారం | 03.01.2025






## తెలంగాణ బిడ్డ దీప్తికి అర్జున అవార్డు

- మరో తెలుగమ్మాయి జ్యోతికి కూడా
- మను, గుకేశ్, హర్మన్ప్రీత్, ప్రవీణ్లకు ఖేల్ రత్నాలు
- 32 మందికి అర్జున అవార్డులు

**మన చౌరాస్తా, హైదరాబాద్ :** 2024 సంవత్సరానికి సంబంధించిన క్రీడా అవార్డులను 2025 జనవరి 2వ తేదీన కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. భారత అత్యున్నత క్రీడా పురస్కారం ధ్యాన్‌చంద్ ఖేల్ రత్న అవార్డుకు నలుగురిని ఎంపిక చేయగా.. మరో 32 మంది క్రీడాకారులను అర్జున అవార్డుకు సెలెక్ట్ చేసింది. ఐదుగురు కోచ్‌లకు ద్రోణాచార్య అవార్డులను ప్రకటించింది. ఈ మేరకు కేంద్ర క్రీడా మంత్రిత్వశాఖ గురువారం (జనవరి 2) జాబితా విడుదల చేసింది. ఈ లిస్ట్‌లో తెలంగాణ అమ్మాయి దీప్తి జువాంజికి స్థానం దక్కింది. పారా అథ్లెట్ దీప్తి జివాంజి అర్జున అవార్డ్ వరించింది. దీప్తితో పాటు మరో తెలుగు యువతి అర్జున అవార్డుకు ఎంపిక అయ్యింది. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖకు చెందిన అథ్లెట్ జ్యోతి యర్రాజి కూడా అర్జున అవార్డ్‌కు సెలెక్ట్ అయ్యింది. అవార్డ్ విజేతలకు 2025, జనవరి 17న న్యూఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో జరగనున్న ప్రత్యేక కార్యక్రమంలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అవార్డులు ప్రదానం చేయనున్నారు.

వరంగల్ జిల్లా కల్లెడ గ్రామానికి చెందిన దీప్తి.. 2024లో పారిస్ వేదికగా జరిగిన పారాలింపిక్స్‌లో బ్రాంజ్ మెడల్ దక్కించుకున్న విషయం తెలిసిందే. 400 మీటర్ల టీ20 విభాగం ఫైనల్స్‌లో 55.82 సెకన్‌లలో రేస్‌ని కంప్లీట్ చేసి తెలంగాణ యువతి కాంస్య పతకం కొల్లగొట్టింది. తద్వారా పారాలింపిక్స్‌లో ఇంటలెక్చువల్ ఇంపెయిర్మెంట్ విభాగంలో భారత్‌కు తొలి ఒలంపిక్ మెడల్ సాధించిన అథ్లెట్గాం దీప్తి దీప్తి జివాంజి రికార్డ్ క్రియేట్ చేసింది. దీనికి ముందు జపాన్‌లో జరిగిన వరల్డ్ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్‌లోను 400ల మీటర్ల రేస్‌ను 55.07 సెకన్లలో పూర్తి చేసి దీప్తి సరికొత్త చరిత్ర సృష్టించింది.

### నలుగురికి ఖేల్ రత్న అవార్డులు

అత్యుత్తమ ప్రదర్శన చేసిన అథ్లెట్లకు ఇచ్చే మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న పురస్కారాన్ని షూటింగ్ స్టార్ మను బాకర్, చెస్ కెరటం దొమ్మరాజు గుకేశ్, పురుషుల హాకీ జట్టు సారథి హర్మన్‌ప్రీత్ సింగ్, పారా అథ్లెట్ ప్రవీణ్‌కుమార్ గెలుచుకున్నారు. 2024 పారిస్ ఒలింపిక్స్‌లో రెండు కాంస్య పతకాలు కైవసం చేసుకుని మను బాకర్ సంచలనం సృష్టించింది. డింగ్ లిరెన్‌ను ఓడించి దొమ్మరాజు గుకేశ్ ప్రపంచ చెస్ ఛాంపియన్ అయ్యాడు. టోక్యో, పారిస్ ఒలింపిక్స్‌లో భారత హాకీ జట్టు చరిత్రాత్మక కాంస్య పతకాలు గెలవడంలో హర్మన్‌ప్రీత్ కీలకపాత్ర పోషించాడు. పారిస్ పారాలింపిక్స్‌లో హైజంప్‌లో ప్రవీణ్‌కుమార్ స్వర్ణం కైవసం చేసుకున్నాడు.

### దీప్తికి రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహం

అంతర్జాతీయ, జాతీయ క్రీడల్లో సత్తా చాటే యువ క్రీడాకారులను ప్రోత్సహించాలనే ప్రజా ప్రభుత్వ స్పోర్ట్స్ పాలసీలో భాగంగా ముఖ్యమంత్రి చేతుల మీదుగా రూ. 1 కోటి , కోచ్ నాగపురి రమేష్ కి రూ. 10 లక్షల నగదు బహుమతిని గతంలోనే అందజేశారు. అదే సమయంలో దీప్తి కి గ్రూప్2 స్థాయి ప్రభుత్వ ఉద్యోగంతో పాటు వరంగల్లో 500 గజాల స్థలం కేటాయించాని నిర్ణయించారు. ఈ విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రోత్సహించింది. పారాలింపిక్స్లో భారత్ తరపున కాంస్య పతకం సాధించిన తెలంగాణ యువ అథ్లెట్, వరంగల్ జిల్లా ముద్దుబిడ్డ దీప్తి జీవాంజి గారు విశిష్ట క్రీడా పురస్కారం అర్జున అవార్డు 2024 కు ఎంపిక కావడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. తెలంగాణ యువ క్రీడాకారులు



మరింతగా రాణించాలని, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, రాష్ట్ర వ్యాప్తంగా నిర్మితం కానున్న స్పోర్ట్స్ కాంప్లెక్సులు అందుకు దోహదపడతాయని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పేర్కొన్నారు.



### జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

2

- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



### స్థానిక ఎన్నికల్లోనూ మనమే గెలవాలి

4

- పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క



### ఘనంగా కొమ్మూరి జన్మదిన వేడుకలు

3

- సేవా కార్యక్రమాలు నిర్వహించిన కాంగ్రెస్

General News



# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

**హైదరాబాద్, మన చౌరాస్తా :** జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం సచివాలయంలోని తన కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ (TUWJ) 2025 మీడియా డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ శ్రీ ఎస్. హరీష్, దేవులపల్లి అమర్, ఐజేయు మాజీ అధ్యక్షులు, కే.విరాహత్ అలీ, టీయుడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు, కె.రాంనారాయణ, టీయుడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వై. నరేందర్ రెడ్డి, జాతీయ కార్యదర్శి, ఐజేయు, కె. సత్యనారాయణ, జాతీయ కార్యవర్గ సభ్యులు, ఐజేయు, కల్కూరి రాములు, ఉప ప్రధాన కార్యదర్శి, టీయుడబ్ల్యూజే, కె. శ్రీకాంత్ రెడ్డి, కార్యదర్శి, టీయుడబ్ల్యూజే, యం. వెంకట్ రెడ్డి, కోశాధికారి, టీయుడబ్ల్యూజే, ఏ. రాజేష్, బి. కిరణ్, గౌస్ మోహియుద్దీన్, అనీల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, టీయుడబ్ల్యూజే, హెచ్.యూ.జే. అధ్యక్షులు, కార్యదర్శులు శిగా శంకర్ గౌడ్, హమీద్ షౌకత్ తదితరులు పాల్గొన్నారు.




## ముగిసిన రాష్ట్రస్థాయి

# అథ్లెటిక్స్, రెజ్లింగ్ పోటీలు

- పరిశీలించిన సీఎం ఓఎస్డీ
- రెజ్లింగ్ లో హనుమకొండకు ఏడు పతకాలు

**హనుమకొండ, మన చౌరాస్తా :** రాష్ట్ర స్థాయి సీఎంకప్ అథ్లెటిక్స్ రెజ్లింగ్ పోటీలు గురువారం ముగిసాయి. స్థానిక జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో గత మూడు రోజులుగా జరిగిన పోటీల్లో రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి దాదాపు 2వేల మంది ఈ పోటీలో పాల్గొన్నారు. గురువారం ఈ పోటీలను ముఖ్యమంత్రి ఓఎస్డీ రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఈ పోటీలను ప్రారంభించారు. అథ్లెటిక్స్ రెజ్లింగ్ పోటీలను వీక్షించారు. గత కొన్ని రోజులుగా హనుమకొండలు జరుగుతున్న సీఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీల నిర్వహణ గురించి జిల్లా క్రీడలు యువజన శాఖ అధికారి గుగులోతు అశోక్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. పోటీలో పాల్గొన్న క్రీడాకారులను సీఎం కప్ పోటీల సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. క్రీడాకారులకు సమకూర్చిన భోజనాన్ని ఆయన ప్రత్యేకంగా పరిశీలించడం కాకుండా భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. క్రీడాకారులకు అందించిన వసతి సౌకర్యాల పై కోచ్ లు మేనేజర్లను అడిగారు. వీరితో పాటు డీసీపీ దేవేందర్ రెడ్డి, ద్రోణాచార్య అవార్డు గ్రహీత నాగపురి రమేష్, డివైఎస్ఓ గుగులోతు అశోక్ కుమార్, తెలంగాణ అథ్లెటిక్స్ రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శులు కె.సారంగపాణి, మహ్మద్ కరీం, ఎన్ఐటి ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ డా.రవికుమార్ లు పాల్గొన్నారు.

### హనుమకొండ రెజ్లర్ల హవా...

రాష్ట్రస్థాయి సీఎం కప్ రెజ్లింగ్ లో హనుమకొండ జిల్లా రెజ్లర్ల హవా కొనసాగింది. రెజ్లర్లు అద్వితీయ ప్రతిభ కనబరిచి 4 స్వర్ణ , ఒక రజతం, రెండు కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు. సబ్ జూనియర్ 60 కేజీలో వి. గణేష్ స్వర్ణం, 53కేజీలో బి.అంజలి, 48 కేజీల విభాగంలో ఎస్.అర్జున్ సాగర్ కాంస్య పతకం కైవసం చేసుకున్నాడు. జూనియర్ బాలికల 50 కేజీల విభాగంలో బి. ప్రణవి, 59 కేజీలో జె.చిన్ని , 61కేజీలో కొర్ర అఖిల్ స్వర్ణ పతకం సాధించగా, 57కేజీలో ఎ.రాహుల్ రజత పతకం కైవసం చేసుకున్నారు. పతకాలు సాధించిన క్రీడాకారులను హనుమకొండ జిల్లా క్రీడల యువజన అధికారి గుగులోతు అశోక్ కుమార్, తెలంగాణ అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ కరీం, వరంగల్, హనుమకొండ జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శులు వై.సుధాకర్, షేక్ రియాజ్, కోచ్ లు కందికొండ రాజు, ఎం.జైపాల్ లు అభినందించారు.



# బీసీటీయూ వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా సాంబమూర్తి

**కాజీపేట, మన చౌరాస్తా :** కాజీపేట ఫాతిమా నగర్ కు చెందిన పెరుమాండ్ల సాంబమూర్తి బీసీటీయూ వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ మేరకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఈ నియామక ఉత్తర్వులను సాంబమూర్తికి అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. బీసీ సంక్షేమ సంఘం అనుబంధ సంఘమైన బీసీ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడిగా వరంగల్ నగరంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల రైల్వే గేట్ లో సోషల్ స్టడీస్ స్కూల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న పెరుమాండ్ల సాంబమూర్తి సేవలందించారని తెలిపారు. బీసీలకు రాజ్యాధికారమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. అంతకుముందు సాంబమూర్తి మాట్లాడుతూ వరంగల్ జిల్లా బిసిటియు అధ్యక్షుడుగా నియమించిన జాతీయ అధ్యక్షులైన జాజుల శ్రీనివాస్ గౌడ్ కు, బి సి టి యు నేతలైన తాళ్లపల్లి సురేష్, సుంకరి శ్రీనివాస్ రావు, ఇతర నేతలకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రకటించారు. అనంతరం సాంబమూర్తిని పలువురు అభినందించారు.



## 'పాటల పల్లకిలో 12 గంటలు'

# పోస్టర్ ఆవిష్కరణ

**జనగామ, మన చౌరాస్తా :** ఈ నెల 12న పాటల పల్లకిలో 12 గంటలు కార్యక్రమం సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జనగామ లో గురువారం నిర్వహించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా కళాకారుల ఆధ్వర్యంలో జనవరి 12న హనుమకొండ పబ్లిక్ గార్డెన్ లో గల నేరెళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణంలో పాటల పల్లకిలో 12 గంటలు అనే కార్యక్రమం జరగనుంది. ఉద్యమ కవి గాయకులు నేర్నాల కిషోర్, టీపీసీసీ సాంస్కృతిక సేన రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘు, ఉద్యమ కళాకారుల సంఘం రాష్ట్ర నేత అనూజు వెంకటేశం నేతృత్వంలో జరిగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క , రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, హన్మకొండ జిల్లా పార్టీ అధ్యక్షులు శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి , గౌరవ అతిథులుగా స్టేషన్ ఘనపూర్ ఏమ్మెల్యే కడియం శ్రీహరి, వర్ధన్నపేట ఏ మ్మెల్యే కే ఆర్ నాగరాజు, పాలకుర్తి శాసనసభ్యులు యశస్విని రెడ్డి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్రా సత్య నారాయణ రావు, మహబూబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ పాల్గొననున్నారు. జనగామ జిల్లాకేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా ఇన్ చార్జి ప్రముఖ ఉద్యమ కవి గాయకులు గజవెల్లి ప్రతాప్ మాట్లాడుతూ ఈనెల 12న జరిగే పాటల పల్లకిలో 12 గంటల కార్యక్రమానికి అందరు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కవులు కళాకారుల ఐక్య వేదిక కన్వీనర్ జి కృష్ణ , కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుగ్గిల నర్సయ్య. టీపీసీసీ సాంస్కృతి సేన జనగామ జిల్లా అధ్యక్షులు బోయిని శ్రీనివాస్, టీపీసీసీ సాంస్కృతిక సేన పాలకుర్తి ఇన్చార్జ్ గుగ్గిళ్ల ఎల్లయ్య, యూట్యూబ్ నటుడు శీను, టిపిసిసి సాంస్కృతిక సేన జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు మునిగాల రజిత, ఉద్యమ కళాకారుడు కంతి నర్సింగరావు, గడ్డం జమదగ్ని, గడ్డం మహేందర్, బుచ్చల నరసింహ, గడ్డం రాజు, గాయకులు తాటికొండ రవి, చెట్ల కుమారస్వామి, డప్పు అనిల్ పాల్గొన్నారు.

Local News



## గోదా అమ్మవారికి పూజలు

**నల్లగొండ, మన చౌరాస్తా:** ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా గురువారం స్థానిక సీతారామచంద్రస్వామి ఆలయంలో వికాస తరంగిణి ఆధ్వర్యంలో 18వ పాశురం సందర్భంగా గోదా అమ్మవారికి సారే (పట్టు వస్త్రాలు , పండ్లు పూలు పసుపు కుంకుమ పిండివంటలు గాజులు) సమర్పించి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రవచకులు శ్రీభాష్యం జగన్నాథచార్యులు, ఈవో జయరామయ్య, కౌన్సిలర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి వికాస తరంగిణి అధ్యక్షురాలు చొక్కారపు మాధవి, కార్యదర్శి ఈశ్వర్ రెడ్డి, మహిళా ఆరోగ్య వికాస్ కోఆర్డినేటర్ యర్రమద సుజాత, శిరీష్ కుమార్, మంతిన మాధవి, ఏచూరి రమాదేవి, నూకల సంధ్యారాణి, అక్కినపల్లి పద్మ, భువనగిరి భారతి, సరస్వతి, అర్చకులు, స్థానాచార్యులు పాల్గొన్నారు.






# ఘనంగా కొమ్మూరి జన్మదిన వేడుకలు

**జనగామ, మన చౌరాస్తా:** జనగామ అభివృద్ధి ప్రదాత, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ ఆధ్వర్యంలో ఓం సాయి గార్డెన్స్ లో వారాహి హాస్పిటల్ వారి సహకారంతో మెగా హెల్త్, బ్లడ్ క్యాంప్ నిర్వహించారు. కార్యక్రమానికి కొమ్మూరి ముఖ్య అతిథిగా హాజరై క్యాంపును ప్రారంభించారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు, జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు, వివిధ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, వార్డు అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### 15వ వార్డులో...

డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి జన్మదిన వేడుకలను స్థానిక సంజయ్ నగర్‌లోని 15 వ వార్డులో ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా బర్త్ డే కేక్ కట్ చేసి అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.





# అభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యం

- చేర్యాల మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకటచారి



**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** అన్ని వర్గాల నిరుపేదల అభివృద్ధి లక్ష్యంగా చేసుకుని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన సాగిస్తోందని, అలాగే జనగామ చేర్యాల అభివృద్ధి కోసం మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కృషి చేస్తున్నారని చేర్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకటచారి అన్నారు. గురువారం వారు మాట్లాడుతూ మహిళా సంక్షేమం కోసం సీఎం రేవంత్‌రెడ్డి కట్టుబడి పని చేస్తున్నారని అన్నారు. అందులో భాగంగానే ఆడబిడ్డలు తల్లిదండ్రులకు భారం కాకూడదనే సదుద్దేశ్యంతో పెళ్లి కానుకగా లక్ష రూపాయలను అందజేసి వారికి ఆర్థికంగా తోడ్పాటును అందిస్తున్నారని తెలిపారు. అలాగే మహిళలకు వడ్డీలేని రుణాలు, ఆర్థిక అభివృద్ధి సాధించేందుకు జీవనోపాదుల ద్వారా రుణాలు అందజేస్తుందని తెలిపారు. రైతు రుణమాఫీ చేసి రైతు ప్రభుత్వంగా కాంగ్రెస్ పార్టీ అవతరించిందన్నారు. అలాగే జనగామ, చేర్యాల ప్రాంత అభివృద్ధి కోసం కొమ్మూరి ప్రతాప రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు.



## అటెండర్ కుటుంబానికి ఆర్థిక సాయం

**పాలకుర్తి, మన చౌరాస్తా :** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో పనిచేసిన అటెండర్ రమేష్ అకాల మరణం చెందారు. గురువారం మండలంలోని ఉపాధ్యాయులు రూ .60,000 సమకూర్చి ఆయన పిల్లల పేరిట తపాలా శాఖలో ఫిక్స్డ్ డిపాజిట్ చేశారు. ఆయా పత్రాలను కేవీపీ బాండ్ రూపంలో ఫిక్స్ చేసి కుటుంబ సభ్యులకు అందజేశారు. గతంలోనూ పలువురు దాతలు స్థానికులు రమేష్ కుటుంబానికి చైతన్ అందించారు. కార్యక్రమంలో ఎంఈవో పి. నరసయ్య, కాంప్లెక్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యూపీహెచ్‌సీ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన డీఎంహెచ్ వో

**వరంగల్, మన చౌరాస్తా :** వరంగల్ జిల్లా డీఎంహెచ్ వో డాక్టర్ బీ సాంబశివరావు చేతుల మీదగా యూ పీ హెచ్ సి 2025 సంవత్సరం క్యాలెండర్ ను ఉద్యోగుల ఆధ్వర్యంలో గురువారం ఆవిష్కరణ చేసారు. అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ వరంగల్ జిల్లా ప్రెసిడెంట్ జన్ను కొర్నాల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ వరంగల్ జిల్లా కోశాధికారి రామ రాజేష్ ఖన్నా, జాయింట్ సెక్రటరీలు డీ.సప్న, నూకల అంజి ,ఎం. శ్రీనివాస్ బాబు,వైస్ ప్రెసిడెంట్ ఏకుల చిరంజీవి, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఆచంట అభిషేక్, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నూర సంపత్ కుమార్ తదితరులు క్యాలెండర్ ఆవిష్కరణ లో పాల్గొన్నారు.



# స్థానిక ఎన్నికల్లోనూ గెలవాలి

■ రాష్ట్ర మంత్రి సీతక్క

**ములుగు , మన చౌరాస్తా :** మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు అని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ములుగు జిల్లా స్థాయి ముఖ్య నాయకుల సమావేశంలో గురువారం పాల్గొన్న మంత్రి మన్మోహన్ సింగ్ మరణానికి సంతాపాన్ని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కార్యకర్తలు అందరూ సమన్వయంతో పని చేయాలని, కార్యకర్తలకు అండగా ఉంటానని తెలిపారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపునకై ప్రతి ఒక్క కార్యకర్త పని చేయాలి అన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికీ అందేలా నాయకులు కృషి చేయాలని కోరారు. పేదల అభ్యున్నతే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు కూడా అర్హులకు అందేలా నాయకులు కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతి కోసం పని చేసిన ప్రతి కార్యకర్తకు సముచిత పదవులు దక్కుతాయని అన్నారు. అరవై యేండ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన మహోన్నత వ్యక్తి మన్మోహన్ సింగ్ అన్నారు. దేశంలో ఆధార్ కార్డును , ఉపాధి హామీ చట్టం, సమాచార హక్కు చట్టం తీసుకువచ్చిన ఘనత కూడా మన్మోహన్ దే అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి కూచన రవళి రెడ్డి, ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.





# ఎంపీని కలిసిన అభిగౌడ్

**జనగామ, మన చౌరాస్తా :** భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ మెంబర్ బాల లక్ష్మిని ఎన్ఎస్‌యూఐ జనగామ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభి గౌడ్ గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి బొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ ఓబీసీ నేత లోక్కుంట్ల ప్రవీణ్ ఉన్నారు.



# టెన్త్ విద్యార్థులకు ఆల్ఇన్‌వన్ బుక్స్ పంపిణీ



**జనగామ, మన చౌరాస్తా :** లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ మిలీనియం కోశాధికారి బండ భిక్షపతి ఆధ్వర్యంలో పూర్వ జిల్లా గవర్నర్ కన్న పరశురాములు జన్మదినం సందర్భంగా జనగామ మండలంలోని గానుగుపహాడ్ గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పూర్వ రీజనల్ చైర్మన్ ఏనుగు నర్సిరెడ్డి మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు సేవా గుణాన్ని అలవర్చుకోవాలని, ఇష్టంగా చదివి ఎంచుకున్న లక్ష్యాన్ని చేదించలని అన్నారు. కార్యక్రమంలో లయన్ ప్రతినిధులు యాటా వెంకటేశ్వర్లు, సుమన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేందర్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, దుర్గాప్రసాద్, లింగారెడ్డి, నీలిమ, శ్రావణి పాల్గొన్నారు.

# పెన్షన్ కోసం పడిగాపులు




**చేర్యాల, మన చౌరాస్తా :** చేర్యాల మండల పరిధిలోని గుర్జకుంట గ్రామంలో రెండు రోజుల పెన్షన్ కోసం పెన్షన్ దారులు పడి గాపులు కాస్తున్నారు. ఊరికి అర కిలోమీటర్ దూరంలో ఉన్న రైతు వేదిక వద్దకు వెళ్లి రోజులుగా పెన్షన్ కోసం ఎదురుచూస్తూ ఉదయం నుండి సాయంత్రం వరకు అక్కడే ఉండి తిరిగి నిరాశతో వెనుదిరుగుతున్నారు. సెంటర్ వద్ద కనీస తాగడానికి నీళ్ల వసతి కూడా లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెన్షన్ దారుల్లో ఎక్కువగా వృద్ధులు, వికలాంగుల ఉన్నందున తమ గోడును అధికారులు పట్టించుకోవాలని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తమకు సకాలంలో పెన్షన్ అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

WANTED విలేకరులు కావలెను




'మన చౌరాస్తా' తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తి స్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'మన చౌరాస్తా' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9676400812

# త్రిష ఇక బిజీ..!

హీరోయిన్స్ చాలా మంది ఏడాదికి ఒకటో లేక రెండో సినిమాలు చేస్తున్నారు. కానీ కొంతమంది భామలు మాత్రం చేతి నిండా సినిమాలతో దూసుకుపోతున్నారు. మొన్నటి వరకు పూజా హెగ్డే, తమన్నా, సమంత లాంటి స్టార్ హీరోయిన్స్ వరుసగా సినిమాలు చేసి ప్రేక్షకులను అలరించారు. కానీ ఆతర్వాత సినిమాలు తగ్గించారు. ఇప్పుడు ఒకటి రెండు సినిమాలు మాత్రమే చేస్తున్నారు. ఆతర్వాత వచ్చిన యంగ్ బ్యూటీస్ శ్రీలీల, కృతి శెట్టి కూడా బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ఫుల్ బిజీగా గడిపేశారు. యంగ్ హీరోలందరి సరసన నటించి మెప్పించారు. ఎక్కడ చూసిన ఈ ముద్దుగుమ్మల పేర్లే వినిపించాయి. కానీ ఫ్లాప్ లు పలకరించడంతో ఈ భామల స్పీడ్ కు బ్రేకులు పడ్డాయి. కానీ ఇప్పుడు ఓ హీరోయిన్ మాత్రం ఎక్కడా తగ్గేదే లే అంటుంది. 2025లో బిజీ హీరోయిన్ ఎవరు అంటే ముందు చెప్పేది ఆమె పేరే. యంగ్ హీరోయిన్ కాదు.. అయినప్పటికీ పాన్ ఇండియా వైడ్ గా సినిమాలు చేస్తుంది.

ఒకటి కాదు రెండు కాదు తెలుగు, తమిళ్, మలయాళం భాషల్లో వరుసగా సినిమాలు చేసి ఆకట్టుకుంటుంది. ఇప్పుడు 2025లోనూ వరుస సినిమాలను లైనప్ చేసి దూసుకుపోతుంది. ఈ ఏడాది ఏకంగా ఆరు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రానుంది ఆ ముద్దుగుమ్మ. పైగా ఆ ఆరు సినిమాలు కూడా పెద్ద హీరోల సినిమాలే.. ఇంతకూ ఆ బ్యూటీ ఎవరో కాదు చెన్నై చంద్రం త్రిష. ఒకప్పుడు ఈ అమ్మడు తెలుగులో స్టార్ హీరోయిన్ గా రాణించింది. ఇప్పుడు పాన్ ఇండియా మూవీస్ తో బిజీగా ఉంది.

త్రిష 2024లో ఒక్క సినిమాలో కూడా నటించలేదు. దళపతి విజయ్ నటించిన గోట్ సినిమాలో స్పెషల్ సాంగ్ లో స్టెప్పులేసింది అంతే.. కానీ ఈ ఏడాది మమాత్రం వరుస సినిమాలను లైనప్ చేసింది. ముందుగా అజిత్ హీరోగా నటిస్తున్న విదాముయార్చి సినిమాలో నటిస్తుంది. ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమాకు మిజ్ తిరుమేని దర్శకత్వం వహించారు. అలాగే అజిత్ నటిస్తున్న మరో సినిమా గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమాలోనూ త్రిషనే హీరోయిన్ గా చేస్తుంది. అధిక్ రవిచంద్రన్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని పుష్ప నిర్మించిన మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్నారు. అలాగే మణిరత్నం దర్శకత్వంలో కమల్ హాసన్ నటిస్తున్న థగ్ లైఫ్ సినిమాలోనూ త్రిష నటిస్తుంది. అలాగే సూర్య 45లోనూ ఈ అమ్మడే హీరోయిన్. వీటితో పాటు మన తెలుగులో మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటిస్తున్న విశ్వంభర సినిమాలో త్రిష హీరోయిన్ గా చేస్తుంది. వీటితో పాటు టోవినో థామస్‌తో ఐడెంటిటీ అనే సినిమా మలయాళంలో చేస్తుంది త్రిష.



# Varsha
## Digitals

మీ పుట్టిన రోజు, పెళ్లిరోజుల శుభాకాంక్షలు..
నూతన సంవత్సర గ్రీటింగ్ కార్డ్స్ మరియు క్యాలెండర్లను ఆకర్శనీయంగా డిజైనింగ్ చేయబడును..
వివరాలకు ఈ కింది నంబర్లను సంప్రదించండి.

**8555 800 812**
**9676 400 812**

